గంగారంలోని పీహెచ్‌సీలో వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్

గంగారం, జూన్ 15: వర్షాకాలం నేపథ్యంలో వైద్య సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ వైద్య సిబ్బందికి సూచించారు. శనివారం మండల కేంద్రంలోని తహసీల్దార్, మండల ప్రజాపరిషత్ కార్యాలయం, కస్తూర్బా పాఠశాలను మండల అధికారులతో కలిసి కలెక్టర్ సందర్శించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ప్రసూతి గది, పేషెంట్ల వార్డులను పరిశీలించారు. ఏజెన్సీ గ్రామాల్లోని గర్భిణులు ప్రభుత్వ దవాఖానల్లో ప్రసూతి అయ్యేలా అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం వివిధ శాఖల అధికారులతో మాట్లాడారు. అధికారులు విధుల్లో సమయపాలన పాటించాలని, వ్యవసాయశాఖ నుంచి రైతులకు పంట దిగుబడి సూచనలు అందించాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాములు, ఎంపీడీవో అప్పారావు, డీటీ పద్మావతి, ఏపీవో హరిప్రసాద్, కస్తూర్బా పాఠశాల ఎస్‌వో సూజాత ఉన్నారు.

కొత్తగూడలో కలెక్టర్ పర్యటన

కొత్తగూడ: మండలంలో కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ శనివారం సుడిగాలి పర్యటన చేశారు. మండలంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రం, ప్రభుత్వ స్పోర్ట్స్ పాఠశాల, తహసీల్దార్ కార్యాలయాలను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. సిబ్బంది క్రమం తప్పకుండా విధులకు హాజరుకావాలన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో భూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నదని, వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్యసేవలు అందించాలన్నారు. వైద్య సిబ్బంది, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా మహబూబాబాద్ జిల్లా, మహబూబాబాద్ మండలం, మహబూబాబాద్ కాపురస్తులగు శ్రీమతి ఆలేటి రమేష్, తండ్రి: లక్ష్మీనర్సయ్య, నివాసం: గ్రామము మహబూబాబాద్, మండలం మహబూబాబాద్ జిల్లా: మహబూబాబాద్ వీరు శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ మహబూబాబాద్ బ్రాంచీ వారిని ఋణ సదుపాయం పొందుటకు హామీగా ఈ దిగువ షెడ్యూల్ ఆస్తిని తమ రిజిష్టర్ గిఫ్ట్ దస్తావేజు నెం. 1065/2024, తేదీ: 29-01-2024 మహబూబాబాద్ సబ్ రిజిష్ట్రార్ వారి సమక్షములో రిజిష్టర్ కాబడిన దాని ద్వారా సంక్రమించిన ఆస్తిని హామీగా ప్రతిపాదించగా సదరు శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ వారు తమ సమ్మతిని తెలిపియున్నారు. సదరు షెడ్యూల్ ఆస్తి విషయమై గాని సదరు ఋణ సదుపాయ విషయమైగాని ఎవరికేని ఎలాంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన (7) దినములలో తగు ఆధారములతో ఈ దిగువ తెలిపిన అడ్రస్ యందు సంప్రదించగలరు. లేని యెడల ఎలాంటి అభ్యంతరములు లేవని తలచి సదరు ఋణ సదుపాయ విషయమై పై కంపెనీ వారు తదుపరి చర్యలు గైకొందురు. గడువు తర్వాత వచ్చిన అభ్యంతరములు పరిగణలోకి తీసుకోబడవు.

షెడ్యూలు ఆస్తి: మహబూబాబాద్ జిల్లా, మహబూబాబాద్ మండలం, మహబూబాబాద్ మున్సిపల్ పరిధిలోని ఇ.నెం. 6-1-108/76/10/1నకు సంబంధించిన గృహనిర్మిత విస్తీర్ణం 164.10 చ.గ.లు సమము 137.20 చ.మీ.లు గల దానికి హద్దులు: తూర్పు: బట్టు హతీరాం గృహం, పడమర: చెన్నబోయిన ఉప్పమ్మ స్థలము, ఉత్తరం: సాయం క్రిష్ణ గృహము, దక్షిణం: 24 ఫీట్ల మున్సిపాలిటీ రోడ్డు.

తేది. 15-06-2024

ఇట్లు: **బి. ఆనంద్ కుమార్,** అడ్వకేట్, మహబూబాబాద్, 506 101, Cell: 9440241819.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా మహబూబాబాద్ జిల్లా, మహబూబాబాద్ మండలం, శనిగపురం గ్రామ కాపురస్తులగు శ్రీమతి బానోతు రమేష్, తండ్రి: రాములు, నివాసం: గ్రామము శనిగపురం, మండలం మహబూబాబాద్ జిల్లా: మహబూబాబాద్ వీరు శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ మహబూబాబాద్ బ్రాంచీ వారిని ఋణ సదుపాయం పొందుటకు హామీగా ఈ దిగువ షెడ్యూల్ ఆస్తిని తమ రిజిష్టర్ విక్రయ దస్తావేజు నెం. 1330/2024, తేదీ: 02-02-2024 మహబూబాబాద్ సబ్ రిజిష్ట్రార్ వారి సమక్షములో రిజిష్టర్ కాబడిన దాని ద్వారా సంక్రమించిన ఆస్తిని హామీగా ప్రతిపాదించగా సదరు శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ వారు తమ సమ్మతిని తెలిపియున్నారు. సదరు షెడ్యూల్ ఆస్తి విషయమై గాని సదరు ఋణ సదుపాయ విషయమైగాని ఎవరికేని ఎలాంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన (7) దినములలో తగు ఆధారములతో ఈ దిగువ తెలిపిన అడ్రస్ యందు సంప్రదించగలరు. లేని యెడల ఎలాంటి అభ్యంతరములు లేవని తలచి సదరు ఋణ సదుపాయ విషయమై పై కంపెనీ వారు తదుపరి చర్యలు గైకొందురు. గడువు తర్వాత వచ్చిన అభ్యంతరములు పరిగణలోకి తీసుకోబడవు.

షెడ్యూలు ఆస్తి: మహబూబాబాద్ జిల్లా, మహబూబాబాద్ మండలం, శనిగపురం రెవిన్యూ పరిధిలోని సర్వేనెం. 261/1/3 (As per Nala) & 216/1/3/1 (As per Dharani) లోని మింజుంలే ఖాళీ స్థల విస్తీర్ణం: 121.00 చ.గ.లు సమము 101.17 చ.మీ.లు గల దానికి హద్దులు తూర్పు: బోడ శ్రీను గారి స్థలం, పడమర: బానోత్ వెంకట్రాములు గృహము, ఉత్తరం: బానోత్ వెంకట్రాము స్థలం, దక్షిణం: PWD రోడ్డు.

తేది. 15-06-2024

ఇట్లు: **బి. ఆనంద్ కుమార్,** అడ్వకేట్, మహబూబాబాద్, 506 101, Cell: 9440241819.

భగ్గుమంటున్న కూరగాయల ధరలు

- కిలో బీరకాయ రూ.120, టమాటా రూ.60..
- ఆందోళన చెందుతున్న సామాన్య, మధ్యతరగతి ప్రజలు

కూరగాయలు కొనుగోలు చేస్తున్న మహిళలు

నర్సింహులపేట, జూన్ 15: కూరగాయల ధరలు రోజురోజుకూ ఆకాశాన్నంటుతున్నాయి. కొంతకాలంగా పప్పుల ధరలు సైతం పెరుగుగడంతో సామాన్య, మధ్య తరగతి ప్రజలు బెంబేలెత్తుతున్నారు. పగటి ఉష్ణోగ్రతలు అధికమవడంతో నిత్యం కూరగాయల ధరలు భగ్గుమంటున్నాయి. మార్కెట్‌కు రూ.100 తీసుకెళ్తే నాలుగైదు రకాల కూరగాయలు వచ్చేది. ఇప్పుడు పరిస్థితి మారిపోయింది. పావుకిలో, అరకిలోతో సర్దుకుపోతున్నారు. రోజంతా కష్టపడినా కూలీ రూ.200 నుంచి రూ. 250 వస్తుండగా ధరల పెరుగుదలతో కడుపునిండా తినలేని పరిస్థితి నెలకొన్నది. కారంతోనైనా కుడుపు నింపుకుందామన్నా కిలో పచ్చిమిర్చి ధర రూ.100 వరకు చేరింది. దీంతో ఎం తినాలో అర్థంగాక ప్రజలు మనోవేదనకు గురవుతున్నారు. అదేవిధంగా కిలో టమాటా రూ.60కి చేరగా, మిగతా కూరగాయలు, ఆకు కూరల ధరలు సైతం రెట్టింపయ్యాయి.

కిలో క్యారెట్ రూ.100, క్యాబేజీ రూ.60, బీట్‌రూట్ రూ.100, బెండకాయ రూ.40, క్యాప్సికం రూ.100, కాకరకాయ రూ.100, బీరకాయ రూ.120, గోరుచిక్కుడు రూ.60, దోస, వంకాయ రూ.60, ఆకుకూరలు గతంలో రూ.10 కట్ట ఇస్తే ఇప్పుడు రూ.30 అమ్ముతున్నారు. వర్షాలు సమృద్ధిగా కురిసి భూగర్భ జలాలు పెరిగితేనే కూరగాయల సాగు అధికమై ధరలు తగ్గే అవకాశం ఉన్నది. ధరలు ఎప్పుడు దిగుతాయోనని ప్రజలు ఆశగా ఎదురు చూస్తున్నారు.

పార్టీ క్యాడర్‌కు అందుబాటులో ఉండాలి

బీఆర్‌ఎస్ పార్టీ అధినేత కేసీఆర్



కేసీఆర్‌తో భరత్‌కుమార్‌రెడ్డి

గూడూరు, జూన్ 15: మహబూబాబాద్ నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కార్యకర్తలకు నిరంతరం అందుబాటులో ఉండాలని బీఆర్‌ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ పార్టీ రాష్ట్ర నాయకుడు బీరవెళ్లి భరత్‌కుమార్‌రెడ్డికి సూచించారు. జిల్లా నాయకుడు వేణుగోపాల్‌రెడ్డితో కలిసి భరత్‌కుమార్‌రెడ్డి శనివారం ఎర్రవెల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో కేసీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గత ఎన్నికలు జరిగిన తీరు, పనిచేసిన పార్టీ నాయకత్వం గురించి వివరించినట్లు బీరవెళ్లి తెలిపారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేశారని అభినందించారని, బీఆర్‌ఎస్‌కు బలమైన క్యాడర్ ఉన్నదని, రానున్న ఎన్నికల్లో బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందన్నారు. పార్టీ కార్యకర్తలకు నిరంతరం అందుబాటులో ఉండి వారికి అండగా నిలవాలని సూచించినట్లు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ ప్రతినిధులను అధిక మెజార్టీతో గెలిపించుకునేందుకు కార్యకర్తలను సిద్ధం చేయాలని కేసీఆర్ సూచించారని తెలిపారు.

తహసీల్దార్‌ను నియమించాలి

బీఆర్‌ఎస్ ఇనుగుర్తి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మహేందర్‌రెడ్డి

మహేందర్‌రెడ్డి

ఇనుగుర్తి, జూన్ 15: ఇనుగుర్తి మండలానికి నూతన తహసీల్దార్‌ను నియమించాలని బీఆర్‌ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బిలి మహేందర్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో కోరారు. ప్రస్తుతం సర్పంచ్‌ల పదవీకాలం ముగియడంతో ప్రత్యేకాధికారుల పాలన కొనసాగుతున్నది. ఇనుగుర్తి మండల కేంద్రంతోపాటు లాలుతండా, శీన్యతండా గ్రామ పంచాయతీలకు తహసీల్దార్‌ను ప్రత్యేకాధికారిగా ఉన్నతాధికారులు నియమించారు. అయితే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో అప్పటి తహసీల్దార్ తోట సూర్యనారాయణ బదిలీపై వెళ్లారు. ఖమ్మం నుంచి వచ్చిన శైలజా తహీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన కొద్ది రోజులకే దీర్ఘకాలిక సెలవు పెట్టుకున్నారు. అప్పటి నుంచి కేసముద్రం తహసీల్దార్ దామోదర్‌కు ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించారు. ఆయన పూర్తిస్థాయి బాధ్యతలు తీసుకోకపోవడంతో ఇనుగుర్తి, లాలుతండా, శీన్యతండా గ్రామ పంచాయతీలకు ప్రత్యేకాధికారి కరువయ్యారు. దీంతో గ్రామాల్లో పారిశుధ్యంతో పాటు అభివృద్ధి పనులు నిలిచిపోయాయని మహేందర్‌రెడ్డి తెలిపారు. భూమి రిజిస్ట్రేషన్లు చేయడానికి నెల్లికుదురు మండల డిప్యూటీ తహసీల్దార్ తరంగిణికి బాధ్యతలు అప్పగించారు. పాఠశాలలు, కళాశాలలు ప్రారంభం కావడంతో విద్యార్థులకు కులం, ఆదాయం, నివాస సర్టిఫికెట్లు తీసుకోవాలంటే రోజుల తరబడి కార్యాలయం చుట్టూ తిరగాల్సి వస్తున్నదని, ఉన్నతాధికారులు స్పందించి ఇనుగుర్తికి నూతన తహసీల్దార్‌ను నియమించాలని వారు కోరారు.

'సాదాబైనామా దరఖాస్తులను పరిశీలించాలి'

తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

గార్ల, జూన్ 15: రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న సాదాబైనామా దరఖాస్తులను వెంటనే పరిష్కరించి రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలు అందజేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఏజెన్సీ గిరిజన గ్రామాల్లో రైతులు తెల్ల కాగితాలపై భూమి పట్టాలను రాసుకుంటూ, రైతుబంధు పథకం, రైతుబీమా లేకుండా తీవ్ర అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం సాదాబైనామాకు ప్రకటన చేయాలని వినతి పత్రం అందజేశామన్నారు. తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి భూక్యా హరినాయక్, మండల అధ్యక్షుడు మాలోత్ శాంతకుమార్, మండల నాయకులు అజ్మీరా వెంకన్న, సాయిరాం, శ్రీనివాస్, రమేష్, పూల్‌సింగ్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

సీపీఎం ఫ్లోర్ లీడర్ సోమయ్య

మహబూబాబాద్, జూన్ 15: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని సీపీఎం ఫ్లోర్ లీడర్ సూర్నపు సోమయ్య అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని గుమ్ముడూరు కమిటీ హాల్‌లో దైవకృప వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ శిక్షణ 6వ బ్యాచ్‌ను సీడబ్ల్యూసీ చైర్‌పర్సన్ సుంకరనేని నాగవాణితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దైవకృప వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ శిక్షణ, మగ్గం వర్కు వంటి అనేక కార్యక్రమాలను నిర్వాహకుడు బానోత్ లోకేశ్ చేపట్టడం అభినందనీయమన్నారు. ఓ వైపు చిన్న పిల్లల అనాథాశ్రమం, ఆదరణ పేరుతో వృద్ధాశ్రమం నిర్వహిస్తూనే మహిళలకు ఇలాంటి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేయడం గొప్ప విషయమన్నారు. లోకేశ్‌ను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ మహిళలకు చేయూత అందించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డీసీపీవో వీరన్న, గుమ్ముడూరుకు చెందిన ఉప్పలయ్య, మహిళలు, స్థానికులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న సూర్నపు సోమయ్య

కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తున్న నాయకులు

కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ

డోర్నకల్, జూన్ 15: మున్సిపల్ కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో 14 మంది లబ్ధిదారులకు మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కల్యాణలక్ష్మి పథకం పేదింటి ఆడబిడ్డలకు వరంలా మారిందన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ తుమ్మ వెంకటరెడ్డి, తహసీల్దార్ కృష్ణవేణి, నాయకులు మాద శ్రీనివాస్, సుమీర్‌చంద్‌జైన్ ఉన్నారు.

మొక్కలతోనే జీవకోటి మనుగడ : ఎంపీడీవో

పాఠశాలలో మొక్కలు నాటుతున్న విద్యార్థులు

చిన్నగూడూరు, జూన్ 15: మొక్కలతోనే జీవకోటి మనుగడ సాధ్యమని ఎంపీడీవో రామారావు, హెచ్‌ఎం రెహమాన్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ఎకోక్లబ్ కార్యక్రమంలో భాగంగా వివిధ రకాల మొక్క లు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలన్నారు. ఇంటింటా విరివిగా మొక్కలు నాటి పల్లెలను పచ్చని సీమలుగా తీర్చిదిద్దుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగేశ్వర్‌రావు, సతీశ్, పుష్పలీల, సతీశ్‌కుమార్, సోని, నాగుల్‌మీరా, శ్రీలత, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది ఉన్నారు.

లంబాడాలకు సముచిత స్థానం కల్పించాలి

ఎల్‌హెచ్‌పీఎస్ ఏక్ మాత్రో రాష్ట్ర అధ్యక్షుడు మంగీలాల్

బయ్యారం, జూన్ 15: రాష్ట్ర ప్రభుత్వం లంబాడాలకు సముచిత స్థానం కల్పించాలని ఎల్‌హెచ్‌పీఎస్ ఏక్ మాత్రో రాష్ట్ర అధ్యక్షుడు వాంకుడోత్ మంగీలాల్ అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో లంబాడా సామాజిక వర్గం ప్రభావం కలిగిన 45 అసెంబ్లీ, 8 పార్లమెంట్ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచిందన్నారు. కానీ రాష్ట్ర క్యాబినెట్‌లో లంబాడా సామాజిక వర్గానికి చెందిన మంత్రి లేకపోవడం అన్యాయమన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం లంబాడా వర్గానికి చెందిన వ్యక్తికి ఎమ్మెల్సీ, మంత్రి పదవి ఇచ్చిందని, కాంగ్రెస్ కూడా ఇవ్వాలని పేర్కొన్నారు. అంతేకాకుండా లకావత్ లక్ష్మీనారాయణకు టీపీసీసీ కేటాయించాలని కోరారు.

బడిబాట ర్యాలీ తీస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

దంతాలపల్లి, జూన్ 15: ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని దంతాలపల్లి జడ్పీఎస్‌ఎస్ ప్రధానోపాధ్యాయుడు వేణుమాధవ్‌రెడ్డి అన్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా శనివారం విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని పిల్లలను సర్కారు బడుల్లో చేర్పించాలన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043.
NTW-318953

WANTED

★Corel Draw Photo Shop Designer M/F Sal: 20K, Office Clerk Female Calculation & Receptionist Sal: 15K, 2 No's Marketing Executives (Male) Sal: 18K. Near RTC X-Road, Pillar No. 34 & 35. 9849003504.
NT-97639

LEASE/ RENT

★హంటర్ రోడ్, దుర్గాదేవి కాలనీ యందు 1st Floor, 1300 Sft. Open Place Rent (or) లీజుకు ఇవ్వబడును. Cont: 6301853214.
NTW-00

REAL ESTATE

★హైదరాబాద్, సంగారెడ్డి, రంగారెడ్డి, కోదాడ పరిసర ప్రాంతాలలో స్థలాలు, పొలాలు, ప్లాట్స్ అమ్మాలన్నా, కొనాలన్నా & డెవలప్ చేసి ఇవ్వాలన్నా సంప్ర: 9133915599, 7995912999.
NT-16

HEALTH CARE

★ఆత్మీయ రిహాబ్ సెంటర్ యందు వృద్ధులకు మరియు పక్షవాతం, సర్జరీ తరువాత రికవరీ కోసం క్యాన్సర్ పేషంట్స్ కొరకు అవసరమగు 24 గం||ల సేవలు అందించబడును. సంప్ర|| 6281476205, 9440325526
KMM_11679

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం: 9182777552

HANAMKONDA 9182777563 9182777618

WARANAGAL 9182777556 9182777557

JAYASHANKAR BHUPALPALLY - 9182777559

MULUGU - 9182777135

JANGAON - 9182777565

19న వయోవృద్ధుల సమస్యలపై ర్యాలీ

తొర్రూరు, జూన్ 15: వయోవృద్ధుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 19న ర్యాలీ నిర్వహించనున్నట్లు విశ్రాంత ఉద్యోగుల సంఘం డివిజన్ అధ్యక్షుడు వంగపల్లి రాజలింగం అన్నారు. వయోవృద్ధుల అవేర్నెస్ డే సందర్భంగా శనివారం సంఘ కార్యాలయంలో సీనియర్ సిటిజన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వృద్ధులను చులకనగా చూడడం, హేళన చేయడం, వేధించడం వంటి సంఘటనలు జరిగినప్పుడు వారికి 'మేమున్నాం' అనే భరోసా కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. వేధింపులకు గురిచేస్తే ఆర్డీవో దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. బుధవారం చేపట్టే ర్యాలీకి మండలంలోని వృద్ధులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. సమావేశంలో ఉల్లి విశ్వనాథాచారి, కాటి ఉపేందర్, నర్సయ్య, కోటయ్య, ఇట్టె సోమారెడ్డి, యాకూబ్, వెంకట్‌రెడ్డి, రాంబాబు, వీరభద్రం, కప్పల సోమయ్య, భూపాల్‌రెడ్డి, జిల్లా, మండల బాధ్యులు పాల్గొన్నారు.

అప్పు చేసి ఉడాయించిన వ్యాపారిని అరెస్ట్ చేయాలి

బస్టాండ్ సెంటర్‌లో బాధితుల ధర్నా

బస్టాండ్ సెంటర్‌లో రోడ్డుపై ధర్నా చేస్తున్న బాధితులు

బయ్యారం, జూన్ 15: అప్పులు చేసి ఉడాయించిన వ్యాపారిని అరెస్ట్ చేసి తమకు న్యాయం చేయాలని బాధితులు మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్ వద్ద శనివారం రాత్రి ధర్నా చేశారు. మండల కేంద్రానికి చెందిన కైరంకొండ గణేశ్ వ్యాపార అవసరాల కోసం తమ వద్ద అప్పులు తీసుకున్నాడని తెలిపారు. ఒకరికి తెలియకుండా మరొకరి వద్ద సుమారు 110 మంది నుంచి రూ.10 కోట్ల వరకు అప్పు చేశాడని, చెప్పకుండా ఆరు రోజుల క్రితం కుటుంబ సభ్యులతో పారిపోయాడని పేర్కొన్నారు. రెక్కలు ముక్కలు చేసుకొని కూలీ పనులు చేసే వారు, చిన్న వ్యాపారాలు చేసుకొనే తమ వద్ద మాయ మాటలు చెప్పి డబ్బులు తీసుకున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. మోసం చేసిన వ్యాపారిని వెంటనే అరెస్ట్ చేసి తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ధర్నా విషయం తెలుసుకున్న ఎస్సై ఉపేందర్ అక్కడికి చేరుకొని వారికి సర్దిచెప్పడంతో ధర్నాను విరమించారు. అయితే బాధితుల ఆందోళన వల్ల మహబూబాబాద్-ఇల్లెందు రహదారిపై కొద్దిసేపు రాకపోకలు నిలిచిపోయాయి. అనంతరం బాధితులు పోలీస్ స్టేషన్‌కు వెళ్లి గణేశ్‌పై ఫిర్యాదు చేశారు.

ఐలయ్య మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న శంకర్‌నాయక్

మాజీ ఎంపీటీసీ ఐలయ్య మృతి

నివాళులర్పించిన ప్రజాప్రతినిధులు, నాయకులు

ఇనుగుర్తి, జూన్ 15: మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపీటీసీ దీకొండ ఐలయ్య(70) అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యేలు బానోత్ శంకర్‌నాయక్, బండి పుల్లయ్య, మాజీ ఎమ్మెల్సీ గండు సావిత్రమ్మ, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి విజయ్ సారథి ఐలయ్య భౌతికకాయంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులు, ఆయన తమ్ముడు, కేసముద్రం పీఏసీఎస్ చైర్మన్ దీకొండ వెంకన్నను పరామర్శించారు. వారి వెంట జడ్పీటీసీ రావుల శ్రీనాథ్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు నజీర్ మహ్మద్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బిలి మహేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు దార్ల రామ్మూర్తి, మామిడి శోభన్, జాటోత్ అరుణా హరిచంద్‌నాయక్, బానోత్ రామన్ననాయక్, గండు రాజు, పార్టీ గ్రామ అధ్యక్షుడు బేతమల్ల చంద్రయ్య ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి

పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

తొర్రూరు, జూన్ 15: సర్కార్ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని హరిపిరాల జడ్పీహెచ్‌ఎస్ పాఠశాల విద్యార్థులకు యూనిఫాం, పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర చరిత్రలో మొట్టమొదటి సారిగా ప్రభుత్వ పాఠశాలలు ప్రారంభమైన మొదటి రోజే విద్యార్థులకు యూనిఫాం, పాఠ్య పుస్తకాలు పంపిణీ చేసిన చరిత్ర కాంగ్రెస్ సర్కారుకే దక్కుతుందన్నారు. పాఠశాలల్లో మెరుగైన సౌకర్యాల కల్పనకు అమ్మ ఆదర్శ కమిటీలను ఏర్పాటు చేశామని, రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే విద్యా కమిషన్ ఏర్పాటు చేస్తుందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి విద్యారంగంలో సమూల మార్పులు చేస్తున్నారని, విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరేవిధంగా బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఉపాధ్యాయులు చొరవ చూపాలన్నారు. ఆ దిశగా విద్యార్థుల తల్లిదండ్రులకు భరోసా కల్పించాలన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, ఎంపీడీవో సిలార్ సాహెబ్, ఎంఈవో గుగులోత్ రాము, ఎంపీటీసీ వల్లపు గోపమ్మ, పీఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, తొర్రూరు మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బీ వెంకటేశ్వర్‌రావు, ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీల శ్రేణులు, విద్యార్థులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

పేదింటి ఆడపిల్లలకు అండగా, రాష్ట్రానికి పెద్ద కొడుకులా సీఎం రేవంత్‌రెడ్డి నిలిచారని ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి అన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పెద్దవంగర మండలానికి చెందిన 31 మంది లబ్ధిదారులకు రూ. 31,31, 496 విలువ చేసే కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందజేసి మాట్లాడారు. కల్యాణలక్ష్మి చెక్కులతో పాటు తులం బంగారం సైతం అందిస్తామన్నారు.

'కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి'

తొర్రూరు, జూన్ 15: మున్సిపాలిటీల్లో పన్నులు వసూలు చేస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ బిల్ కలెక్టర్‌లు, కంప్యూటర్ ఆపరేటర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని కాంట్రాక్ట్ ఉద్యోగులు కోరారు. శనివారం పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 25 ఏళ్లుగా గ్రామ పంచాయతీల్లో పనిచేస్తూ అనేక ఇబ్బందులు పడుతున్నామని బిల్ కలెక్టర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు తెలిపారు. మున్సిపల్ కార్పొరేషన్ పేరుతో ప్రభుత్వం ఇటీవల ఓ సర్క్యులర్ జారీ చేసి కాంట్రాక్ట్ బిల్ కలెక్టర్లను తొలగించి వారి స్థానంలో వీఆర్వోలు, వీఆర్ఏలకు బాధ్యతలు ఇవ్వాలని నిర్ణయించడం సరికాదన్నారు. ఇప్పటికే ఆన్‌లైన్ బిల్లింగ్ మిషన్లను తాత్కాలిక బిల్ కలెక్టర్ల నుంచి తీసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్ట్ బిల్ కార్మికులను క్రమబద్ధీకరించి పేస్కేల్ వర్తింపజేసేందుకు గత ప్రభుత్వం మాట ఇచ్చిందని, కాంగ్రెస్ ప్రభుత్వం కాంట్రాక్ట్ బిల్ కలెక్టర్ల జీవితాలను వీధుల పాలు చేయకుండా సరైన నిర్ణయం తీసుకొని ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. బిల్ కలెక్టర్లు ఎం వెంకట్రామనర్సయ్య, యాకయ్య, శంకర్, ఉపేందర్, వెంకన్న, ప్రశాంత్ పాల్గొన్నారు.

వెంకటయ్య కుమారుడికి ఆర్థిక సాయం అందిస్తున్న గ్రామస్తులు

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

గార్ల, జూన్ 15: మండలంలోని గోపాలపురం గ్రామానికి చెందిన కొప్పుల వెంకటయ్య (64) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ క్రమంలో గ్రామస్తులందరూ చందాలు వేసుకొని రూ.17,400ను శనివారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. వెంకటయ్య గ్రామంలో వంట మనిషిగా 29 ఏళ్లుగా పని చేస్తూ, శుభ కార్యాలకు ఉచితంగా వంట చేస్తుండేవాడని గ్రామస్తులు తెలిపారు. కార్యక్రమంలో ఫ్రెండ్స్ యూత్‌క్లబ్ సభ్యులు, గ్రామస్తులు దనియాకుల రామారావు, శ్రీధర్, గోసు రమేశ్, బడ్ల అప్పిరెడ్డి, ఎర్రబోయిన కృష్ణ, జడ శ్రీను, వీరయ్య మేస్త్రీ జనార్దన్ పాల్గొన్నారు.